ఆర్టీసీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలి

● ఆర్టీసీ కానిస్టేబుల్స్ పాసింగ్ పరేడ్‌లో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కానిస్టేబుళ్ల పాసింగ్ పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్

కొండాపూర్, ఫిబ్రవరి 7 : నిబద్ధతతో పని చేస్తూ, ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని రవాణా, సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో కమాండెంట్ సన్నీ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకుని కొత్తగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో విధుల్లో చేరుతున్న కానిస్టేబుల్స్ పాసింగ్ పరేడ్‌లో బుధవారం ఆయన సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో కలిసి పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కారుణ్య నియామకాల్లో భాగంగా నూతనంగా విధుల్లో చేరుతున్న 80 మంది కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. విధుల్లో నిబద్ధతతో ముందుకు సాగుతూ, సంస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. మేడారంలో కొనసాగుతున్న జాతరకు భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడం మీ ముందున్న మొదటి లక్ష్యమన్నారు. త్వరలోనే కొత్త బస్సులను కొనుగోలు చేసి, మరిన్ని నియామకాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ అధికారి కృష్ణకాంత్, బెటాలియన్ అధికారులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

తనను కలిసిన ఆటోడ్రైవర్లతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,ఫిబ్రవరి 7: ఆటో కార్మికుల(డ్రైవర్ల)సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. దుండిగల్ గ్రామానికి చెందిన పలువురు ఆటోడ్రైవర్లు బుధవారం ఎమ్మెల్సీని శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు తన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో దుండిగల్ కౌన్సిలర్లు, గోపాల్‌రెడ్డి, కృష్ణాయాదవ్,తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలువురు బుధవారం శంభీపూర్‌లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కుత్బుల్లాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 7: కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా మార్చుతానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు బుధవారం ఆయన చైర్మన్ సన్నశ్రీ శైలంయాదవ్‌తో కలసి శంకుస్థాపన చేశారు. రూ.81లక్షలతో రోడ్లు, రూ.15లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తారు. ఇటీవలే పనులు పూర్తయిన రూ.76 లక్షల విలువైన తారు రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రంలో రూ. 5 లక్షలతో ఏర్పాటైన వంటగదిని ఎమ్మెల్యే ప్రారంభించారు. కొంపల్లి మున్సిపాలిటీలో మౌలిక వసతులు ఏర్పాటయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో వైస్‌చైర్మన్ గంగయ్యనాయక్, బీ. హన్మంతరావు, కౌన్సిలర్లు కిరణ్, వసంత, ఫాక్స్‌డైరెక్టర్లు మల్లేష్, మధు, స్థానికులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి.. 4 సీలింగ్ ఫ్యాన్ల వితరణ

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 7: కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్‌కు చెందిన 'సేవ్ ఏ లైఫ్.. సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురగణ రాణాప్రతాప్ మయూరినగర్‌లోని ఆశ్రయ వృద్ధాశ్రమానికి 4 సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందజేశారు. పలువురు ఆయన్ను అభినందించారు. కార్యక్రమంలో మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు సుశీలారెడ్డి, సంస్థ సభ్యులు, అనాథాశ్రమం నిర్వాహకులు ఉన్నారు.

డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములవ్వాలి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 7: యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, దేశానికి ఆదర్శంగా నిలవాలని మాదాపూర్ డీసీపీ వినీత్ అన్నారు. మాదాపూర్ జోన్ డీసీపీ కార్యాలయంలో బుధవారం అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ జేమ్స్‌బాబుతో కలిసి మాదకద్రవ్యాల కారణంగా కలిగే దుష్పరిమాణాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత దేశానికే ఆదర్శవంతంగా నిలవాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒకరు భాగస్వామ్యం వహించాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన అవసరం

దుండిగల్,ఫిబ్రవరి 7: ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని డా.రెడ్డీస్ ల్యాబ్‌లో ఆ సంస్థ ఉద్యోగులకు బుధవారం మియాపూర్ ట్రాఫిక్‌పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ అదనపు డీసీపీ వేణుగోపాల్‌రెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ వెంకటయ్య, టీటీఐ ఇన్‌చార్జి గురువయ్య, మియాపూర్ ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఎస్ఐలు మల్లేశ్వర్, నవీన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

శివశంకర్‌నగర్‌లో అధికారులతో కలిసి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, ఫిబ్రవరి 7 : సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని శివశంకర్‌నగర్‌లో జలమండలి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. జలమండలి డీజీఎం శంశీర్, బాపిరెడ్డి, నాయకులు భిక్షపతి, శ్రీను, యాదగిరిగౌడ్, మహేశ్, వేణు, సురేందర్‌నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్..

● డిప్యూటీ సీటీ ప్లానర్ సుస్మిత

కూకట్‌పల్లి సర్కిల్ శాతవాహన కాలనీలో రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 7 : జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో రోడ్డు ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టినట్లు డిప్యూటీ సిటీ ప్లానర్ సుస్మిత అన్నారు. బుధవారం సర్కిల్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహనగర్ కాలనీలో రోడ్డు ఆక్రమణలను కేపీహెచ్‌బీ కాలనీ ట్రాఫిక్ అధికారులతో కలిసి తొలగించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని పలు ప్రధాన రహదారుల్లో రోడ్డు పక్కన చిరు దుకాణాలు ఏర్పాటు చేసుకుని రోడ్డును ఆక్రమించడం జరిగిందని.. తద్వారా ఆ రోడ్డు మార్గంలో వాహనాల రాకపోకలకు..సాధారణ ప్రజలు రోడ్డు పక్కన నడవాలంటే ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రతిరోజూ ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో రోడ్డు ఆక్రమణలను తొలగించడం జరుగుతుందన్నారు. ముందస్తుగా ఆయా ప్రాం తాల్లో రోడ్డు ఆక్రమించిన వారికి నోటీసులు అందిస్తున్నామన్నారు. ట్రాఫిక్ అధికారులతో కలిసి ప్రతిరోజూ స్పెషల్ డ్రైవ్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వెంకట్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపాలి

నిరసన తెలుపుతున్న జగద్గిరిగుట్ట ఆటోడ్రైవర్లు, ఏఐటీయూసీ నేతలు

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 7 : మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఆటోడ్రైవర్లకు ఉపాధి పోయిందని ఏఐటీయూసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారాన్ని కోరుతూ జగద్గిరిగుట్టలో బుధవారం నిరసనకు దిగారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోనే 2 లక్షలకుపైగా ఆటో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రవీణ్, దుర్గయ్య, రాములు ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

'వీఎన్ఆర్'లో భారత మాజీ క్రికెటర్ల సందడి

విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడుతున్న ఇర్ఫాన్‌పఠాన్, ఎమ్మెల్యే ప్రసాద్

దుండిగల్,ఫిబ్రవరి7: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ పరిధిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్‌వీజేఐఈటీ) కళాశాలలో భారత క్రికెట్‌జట్టు చీఫ్ సెలక్టెర్ ఎమ్మెస్కే ప్రసాద్, మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌లు సందడి చేశారు. 'ఐపీఎల్ ఆన్ స్టార్' పేరిట కళాశాలలో స్టార్‌స్పోర్ట్స్(తెలుగు) ఛానల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'ప్రోమో' చర్చా కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో కొద్దిసేపు క్రికెట్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో ఐపీఎల్ తెలుగు వ్యాఖ్యాత వింధ్య తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికను పరిరక్షిస్తాం

● ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

అంబేద్కర్ నగర్‌లో కబ్జాకు గురైన శ్మశానవాటిక స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 7 : కబ్జాదారులు నానాటికీ బరి తెగిస్తున్నారని మనిషి ఆఖరి మజిలీ అయిన శ్మశాన వాటిక స్థలాన్ని వదలటం లేదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో శ్మశాన వాటికల పరిరక్షణతో పాటు సౌకర్యాల కల్పనకు కృషి చేశామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ అంబేద్కర్ నగర్‌లోని హిందూ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు రాత్రికి రాత్రే ఫెన్సింగ్ వేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ సహా కాలనీవాసులతో కలిసి కబ్జాకు గురైన స్థలాన్ని బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్మశాన వాటిక స్థలాన్ని ఎట్టి పరిస్థితులలో కబ్జా కానివ్వబోమని, పరిరక్షించుకుని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారెవరైనా ఉపేక్షించబోమని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. తక్షణమే శ్మాశాన వాటిక స్థలంలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించాలని రెవెన్యూ, పోలీసు అధికారులకు ఎమ్మెల్యే గాంధీ సూచించారు. వాటిక స్థలం చుట్టూ ప్రహరీ, అంతర్గత రహదారులు, ప్లాట్ ఫాంలు, ఇతర వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

యానిమల్ కేర్ సెంటర్ పరిశీలన..

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఎల్లమ్మ బండలో ఉన్న యానిమల్ కేర్ సెంటర్‌ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా వీధి కుక్కల స్టెరిలైజేషన్ ప్రక్రియను వైద్యులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వీధి కుక్కల కేర్ సెంటర్ నిర్వహణ పట్ల సిబ్బందిని అభినందించారు. వీధికుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, శివరాజ్ పాల్గొన్నారు.

*ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ఎన్‌టీఆర్‌నగర్‌లోని షిర్డీ సాయిబాబా దేవాలయ రెండో వార్షికోత్సవంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 108 కలశాల స్థాపన, రుద్రహోమం, పుష్పార్చన, మంగళహారతి పూజాదికాలలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.

అభివృద్ధి నిధులు తగ్గించారు.. : ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్ : గతంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నిధులను తగ్గించారని తద్వారా పురోగతి నెమ్మదించిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో డివిజన్ అభివృద్ధికి నెలకు రూ.8 కోట్ల వరకు విడుదలయ్యేవని, ప్రస్తుతం సగం కూడా మంజూరు కావడంలేదన్నారు. నియోజకవర్గ పరిధిలో సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జడ్సీ కార్యాలయంలో జడ్సీ స్నేహ శబరీష్, డీసీలు రజనీకాంత్, వంశీకృష్ణ, కార్పొరేటర్లు హమీద్ పటేల్, ఉప్పల పాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, దేదీప, రాజుకుమార్ సహా ఆయా విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే మంజూరై శంకుస్థాపన పూర్తి చేసుకున్న పెండింగ్ పనులన్నింటినీ పూర్తి చేయాలన్నారు. చెరువు స్థలాలు కబ్జాకు గురి కాకుండా రక్షించటంతో పాటు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పనులపై జడ్సీ కార్యాలయంలో అధికారులతో సమావేశంలో ఎమ్మెల్యే గాంధీ, జడ్సీ స్నేహ

సంక్షేమ సంఘం అధ్యక్షుడికి అభినందనలు

కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రభాకర్‌రెడ్డినగర్, రాంరెడ్డినగర్, మసీదుగడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అబ్దుల్‌బాకీ, ప్రధాన కార్యదర్శిగా దత్తు ముదిరాజ్ విజయం సాధించిన సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాంరెడ్డి, విష్ణు, రమేశ్, కాంగ్రెస్ నేతలు బ్రహ్మానందరెడ్డి, అరవిందర్‌రెడ్డి, బాబు, మో యిజ్, నాగమల్లి ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 7

తాండ్ర వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

మియాపూర్, ఫిబ్రవరి 7 : కమ్యూనిస్టు నాయకుడు తాండ్రకుమార్ ద్వితీయ వర్ధంతిని ఈ నెల 14న నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన గోడ పత్రికలను ఎంసీపీఐ(యూ) నేతలు బుధవారం మియాపూర్ డివిజన్‌లో ఆవిష్కరించారు. మియాపూర్ చౌరస్తాలోని తాండ్ర స్థూపం నుంచి ఎంఏ నగర్‌లోని పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రాంబాబు, తుకారం,సుకన్య,మల్లేశ్, రమేశ్, అనిల్ కుమార్, కళావతి, పుష్ప, దశరథ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్,ఫిబ్రవరి 7: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు,దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలు/బస్తీలకు చెందిన యువజనసంఘాలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీనేతలు, కార్యకర్తలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు.

పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

గంగపుత్ర కాలనీలో అధికారులతో కలిసి పెండింగ్ పనులను పరిశీలిస్తున్న ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, ఫిబ్రవరి 7 : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ గంగపుత్ర కాలనీలో పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులకు డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ సూచించారు. బుధవారం గంగపుత్ర కాలనీలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ అరవిందర్‌రావు, వాటర్ వర్క్స్ అధికారి తేజ, గంగపుత్ర సంఘం నూతన అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి అశోక్, భిక్షపతి, దానయ్య, పెంటయ్య, శివ రాజు, సత్యనారాయణ, నర్సింగ్‌రావు, కొండమ్మ, మల్లేశ్ యాదవ్, చందుయాదవ్, బుర్రి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి సూరారం కట్టమైసమ్మ జాతర

దుండిగల్,ఫిబ్రవరి 7: సూరారం కట్టమైసమ్మ, రేణుకాఎల్లమ్మ తల్లి జాతర ఈనెల 10 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం దేవస్థానం కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మురం చేశారు. ఆరు రోజుల పాటు జాతర జరుగనుండగా ఆదివారం (11న) ప్రధాన జాతర జరుగనుంది.

అక్రమ నిర్మాణం కూల్చివేత

మూసాపేట, ఫిబ్రవరి 7: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్‌లో అక్రమంగా చేపట్టిన భవన నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపించారు. గాయత్రినగర్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపట్టడంతో ఎస్‌టీఎఫ్ టీమ్ ఇన్‌చార్జి రూపాదేవి ఆదేశాల మేరకు బుధవారం అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. ఈ సందర్భంగా రూపాదేవి మాట్లాడుతూ.. భవన యాజమాని జీ ప్లస్ టూ నిర్మాణానికి అనుమతులు తీసుకుని అదనంగా మరో నాలుగు అంతస్తులు నిర్మించాడు. ఈ విషయంపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇప్పటికే రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. నిర్మాణదారుడు వాటిని పట్టించుకోకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలను సిబ్బంది సహాయంతో తొలగించామని పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మూసాపేట, ఫిబ్రవరి 7: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. బుధవారం మృతదేహాన్ని స్థానికులు గుర్తించి కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు 50-55 సంవత్సరాలు ఉంటాయని భావిస్తున్నారు. చుట్టు పక్కల పరిశీలించిన మృతుడి ఎటువంటి వివరాలు లభించలేదు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతర నిర్వహణ పేరుతో చందాలు వసూలు

● నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ ఫిర్యాదు

సూరారం సీఐ వేంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేస్తున్న దేవస్థానం కమిటీ ప్రతినిధులు

దుండిగల్,ఫిబ్రవరి 7: సూరారం కట్టమైసమ్మ జాతర నిర్వహణ పేరుతో చందాలు వసూలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూరారం కట్టమైసమ్మ దేవస్థానం కమిటీ ప్రతినిధులు బుధవారం సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ వెంకటేశ్వరరావును కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆలయ కమిటీ పేరుతో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్లెక్సీలను ఏర్పాటు చేస్తూ భక్తులను తప్పుదోవపట్టిస్తున్నాడని పేర్కొన్నారు. వాస్తవానికి దేవస్థానం కమిటీని ప్రతిఏటా గ్రామస్తుల సమక్షంలో ఎన్నుకుని ఐక్యంగా జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కమిటీ చైర్మన్ ఎవరూ లేరని, అందరు సభ్యులుగానే ఉన్నారన్నారు. ఇటువంటి సమయంలో తాను కట్టమైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌ను అంటూ ఓ వ్యక్తి ప్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడం మంచిది కాదన్నారు. సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గంజాయి విక్రేత అరెస్టు

దుండిగల్,ఫిబ్రవరి7: ఓ కళాశాల సమీపంలో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న యువకుడిని బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సాలోని బర్గర్ జిల్లా అట్టవీర మండలం ముత్యాల సోమరాజులు కొడుకు సాయికిరణ్(24) ఏపీలోని వైజాగ్‌లో హోటల్ మేనేజ్‌మెంట్‌లో గ్రాడ్యూయేషన్ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం కొన్ని నెలల కిందట నగరానికి వలసవచ్చి మాదాపూర్‌లోని స్నేహిడుడి వద్ద పేయింగ్ గెస్ట్‌గా ఉంటున్నాడు. ఈ క్రమంలో సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో కొన్ని రోజులుగా ఒడిస్సాలోని అట్టవీరకు చెందిన గంజాయి సరఫరాదారు ఆర్.సనోజ్ వద్ద కిలోల చొప్పున గంజాయిని కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చి దానిని చిన్న, చిన్న ప్యాకెట్‌లుగా చేసి విక్రయిస్తున్నట్లు బాలానగర్ ఎస్ఓటీ పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం బాచుపల్లిలోని గోకరాజురంగరాజు కళాశాల పరిసర ప్రాంతంలో సాయికిరణ్ ఎండుగంజాయిని విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 1.2కిలో గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతన్ని బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

ఘనంగా రమాబాయి జయంతి

మూసాపేట, ఫిబ్రవరి 7: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర దళిత నాయకుడు కర్క పెంటయ్య హాజరై రమాబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. జీహెచ్ఎంసీ కార్మికులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో శారదారెడ్డి, కర్క డాకయ్య, నర్సింగ్‌రావు, నర్సయ్య పాల్గొన్నారు.

రమాబాయి సేవలు స్ఫూర్తిదాయకం

కేపీహెచ్‌బీ కాలనీ : సమాజానికి రమాబాయి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం కూకట్‌పల్లి అంబేద్కర్ వై జంక్షన్‌లో దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర